క్లుప్తంగా

ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని వినతి



పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ నరేష్ బన్సల్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాగన్న

హుజూర్‌నగర్ : ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ నరేష్ బన్సల్ (ఎంపీ)ను ఆయన కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. కాంట్రాక్టు కార్మికులకు ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనాలు అందించాలని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలన్నారు. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ 17వేల మంది ఉద్యోగుల్లో 5,500మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించడం అన్యాయమన్నారు. తిరిగి వారిని విధుల్లోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న కేఎల్ఎన్ ప్రసాద్

మునగాల : మండలంలోని తాడువాయిలో గౌడసంఘం ఆధ్వర్యంలో నిర్మించే కంతమహేశ్వరస్వామి దేవాలయ నిర్మాణానికి గౌడ సంఘం రాష్ట్ర నాయకుడు కేఎల్ఎన్ ప్రసాద్ గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కంతమహేశ్వరస్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు. గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన కంతమహేశ్వరస్వామి, సురమాంబ దేవి, రేణుక, ఎల్లమ్మ గుళ్ల నిర్మాణాలను వీలైనంత త్వరలో పూర్తి చేసుకొని అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో దేశగాని యాదగిరి, కారింగుల వీరయ్య, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, కారింగుల లింగయ్య, లక్యానాయిక్, పలువురు గౌడకులస్తులు పాల్గొన్నారు.

సాగు నీరందించేందుకు కృషి

నడిగూడెం : పంటలకు నీరందించేందుకు కృషి చేస్తున్నట్లు నీటిపారుదల శాఖ ఈఈ సత్యనారాయణ తెలిపారు. గురువారం మండల పరిధిలోని కాగితరామచంద్రాపురం వద్ద సాగర్ ఎడమకాల్వకు అనుబంధంగా ఉన్న ఎల్–36 ఎత్తిపోతల పథకాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎత్తిపోతల పథకాన్ని విస్తరించి, అక్కడి నుంచి త్వరలోనే చెన్నకేశ్వాపురం, కరివిరాల, వెంకట్రాంపురం, మోతె మండలంలోని తుమ్మలపల్లి గ్రామాలకు పాలేరు బ్యాక్ వాటర్ అందించేందుకు త్వరలోనే సర్వే నిర్వహించనున్నట్లు తెలిపారు. దీంతో ఆయా గ్రామాల చెరువులను నింపడంతో పాటు నాలుగు గ్రామాలకు సాగునీరు అందుతుందన్నారు. ఆయన వెంట జేఈ బల్మూరి దుర్గయ్య, చెన్నకేశ్వాపురం మాజీ సర్పంచ్ పాలడుగు ప్రసాద్, రైతులు ఉన్నారు.

తిరుపతిలో సర్వారం కోలాట బృందం ప్రదర్శన



తిరుపతిలో కోలాటం ప్రదర్శిస్తున్న కళాకారులు

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామానికి చెందిన హరే శ్రీనివాస కోలాట బృందం 50మంది సభ్యులు తిరుపతిలో శ్రీవారి సేవలో భాగంగా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం మాస్టర్ చామకూరి రామకృష్ణ గురువారం మాట్లాడారు. ఇప్పటి వరకు 80కోలాట బృందాలు తిరుపతిలో ప్రదర్శన నిర్వహించినట్లు తెలిపారు. సేవ చేయడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయ నూతన కమిటీ ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గం

గరిడేపల్లి : మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా ముత్తినేని సోమయ్య, ఉపాధ్యక్షులుగా రామకృష్ణ, వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా ముత్తినేని రామయ్య, సహాయ కార్యదర్శి చనగాని నాగయ్య, కోశాధికారి సుందరి వీరరాఘవయ్య, ముఖ్య సలహాదారుడిగా సంకబుడ్డి నరసయ్య, గౌరవ అధ్యక్షుడిగా అమరగాని బక్కయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ ముత్తినేని సోమయ్య మాట్లాడారు. సభ్యులు దేవాలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో సుందరి సత్యనారాయణ, కీత సోమయ్య, రామకృష్ణ, సైదులు, వెంకన్న, కోటేశ్వరరావు, సుబ్బయ్య, ఆనంద్‌బాబు, బొల్లెపల్లి శ్రీనివాసు, నరసింహారావు పాల్గొన్నారు.

సర్కారు బడికి సకల హంగులు

- బక్కమంతులగూడెం యూపీఎస్‌కు రూ.10లక్షలు మంజూరు
- ఎస్‌డీఎఫ్ నిధులతో పాఠశాలలో మౌలిక వసతుల కల్పన



పాఠశాలలో చేపడుతున్న మరమ్మతులు



తరగతి గదిలో వేస్తున్న టైల్స్

మఠంపల్లి : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధే లక్ష్యంగా గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య, మెరుగైన మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది. దీంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోయాయి. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మెరుగైన వసతులతో ప్రభుత్వ పాఠశాలలను తయారవుతున్నాయి. మండలంలోని బక్కమంతులగూడెం ప్రాథమికోన్నత పాఠశాల (యూపీఎస్)కు మంత్రి ఉత్తమ్ సహకారంతో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10లక్షలు మంజూరయ్యాయి. ఆ నిధులతో పాఠశాలలో మరమ్మతులు, అభివృద్ధి పనులతో సకల హంగులు ఒనగూరుతున్నాయి. గ్రామంలో నడిబొడ్డున ఉన్న పురాతన పాఠశాల శిథిలావస్థకు చేరడంతో గత కొన్నాళ్ల క్రితం ఊరుబయట మరొక పాఠశాలను నిర్మించారు. అయితే ఆ పాఠశాలకు కూడా పూర్తిస్థాయిలో సౌకర్యాలు ఏర్పాటు చేయలేదు. కనీసం ప్రహరీ, విద్యుత్, క్లాస్‌రూంలో బెంచీలు తదితర సౌకర్యాలు లేకపోవడం, పాఠశాల శిథిలావస్థకు చేరడంతో సరిపడా ఉపాధ్యాయులు ఉన్నా గ్రామంలో తల్లిదండ్రులు తమ పిల్లలను పక్క గ్రామాల్లోని పాఠశాలలకు పంపుతున్నారు.

ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10లక్షలు మంజూరు..

మండలంలోని బక్కమంతులగూడెం పాఠశాల పరిస్థితిని గ్రామపెద్దలు పలువురు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అందుకు ఆయన స్పందించి పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వం నుంచి ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10లక్షలు మంజూరు చేయించారు. దీంతో పాఠశాలలో కాంక్రీట్, టైల్స్, తలుపులు, కిటికీలు, రంగులు, బెంచీలు తదితర మౌలిక వసతులు శరవేగంగా జరుగుతున్నాయి. దీంతో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో సుమారు 120నుంచి 140 మంది వరకు చదువుకున్న ఈ యూపీఎస్‌లో ఇటీవల కేవలం 20నుంచి 30మంది విద్యార్థులే చదువుతున్నారు. అయితే పాఠశాలకు ఇప్పటికీ 5గురు ఉపాధ్యాయులు ఉన్నందున పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి తమ పిల్లలను తిరిగి యూపీఎస్‌లో చేర్పించేందుకు పలువురు తల్లిదండ్రులు ఆసక్తి కనబర్చుతున్నారని గ్రామస్తులు తెలుపుతున్నారు. అయితే రూ.10లక్షల నిధులతో అన్ని వసతులు కల్పించడం కష్టం కాబట్టి మరిన్ని నిధులు మంజూరు చేస్తే పూర్తిస్థాయిలో ప్రహరీ నిర్మాణం, మరుగుదొడ్ల నిర్మాణం కూడా పూర్తవుతాయని, మంత్రి దృష్టి సారించి పాఠశాలకు మరిన్ని నిధులు మంజూరు చేయించి సౌకర్యాలు కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నిధుల మంజూరుతో పాఠశాలకు పూర్వవైభవం



"గ్రామంలోని పాఠశాలను గత కొన్నేళ్లుగా పట్టించుకునే నాధుడే లేక, అభివృద్ధి లేకపోవడంతో విద్యార్థులు సంఖ్య పూర్తిగా తగ్గిపోయింది. దీంతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లాం. స్పందించిన ఆయన రూ.10లక్షలు ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరు చేయించారు. ప్రస్తుతం జరుగుతున్న పనులతో పాఠశాలకు పూర్వవైభవం రానుంది.

– బోగాల వీరారెడ్డి, బక్కమంతులగూడెం

పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి



"పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు మౌలిక వసతులతో తల్లిదండ్రులు పిల్లలను తిరిగి ఇదే పాఠశాలకు పంపించేందుకు సిద్ధపడుతున్నారు. అయితే ప్రభుత్వం పాఠశాలలో ప్రహరీ, మరుగుదొడ్ల సౌకర్యం తదితర పనులకు మరికొన్ని నిధులు మంజూరు చేయించి పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలి.

– వల్లభనేని పూర్ణచందర్‌రావు, బక్కమంతులగూడెం

మంత్రి ఉత్తమ్ చొరవతో ఉమ్మడి జిల్లా అభివృద్ధి

- ఎమ్మెల్సీ శంకర్‌నాయక్



కట్ట మైసమ్మ ఆలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

పాలకవీడు : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవతో ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధిలో పరుగులు పెడుతుందని ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని బెట్టెతండాలో నూతనంగా నిర్మించిన కట్ట మైసమ్మ ఆలయ ప్రారంభోత్సవానికి ఆయన హాజరై మాట్లాడారు. మైసమ్మ తల్లి దీవెనలతో ప్రభుత్వం తలపెట్టిన పథకాలు, అభివృద్ధి పనులు దిగ్విజయంగా పూర్తి కావాలని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయం కోసం స్థలం దానం చేయడమే కాకుండా ఆలయాన్ని సొంత ఖర్చులతో నిర్మించిన స్థానికులు డాక్టర్ భూక్యా నాగేందర్, డాక్టర్ కరుణాకర్‌ను ఆయన అభినందించారు. అనంతరం గ్రామస్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాళోతు మోతీలాల్, మఠంపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మంజీనాయక్, సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ భూక్యా సక్కునాయక్, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైభవంగా గ్రామదేవతల విగ్రహాల ప్రతిష్ఠాపనోత్సవం



మఠంపల్లి : పూజలు చేస్తున్న నరసింహారెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్ : పూజలు చేస్తున్న భక్తులు

మఠంపల్లి : మండలంలోని పెదవీడులో గ్రామదేవతలైన ముత్యాలమ్మ, బంగారమ్మ, పెద్దమ్మ, పోతురాజు, ఇంద్రవెల్లి ముత్యాలమ్మ, లింగమంతులస్వామి విగ్రహ ప్రతిష్ఠలను గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు ఉదయం ప్రత్యేక పూజలు చేసి ప్రతిష్ఠ గావించారు. అదే విధంగా అన్నదానం చేపట్టారు. వేడుకలో ఒంటెద్దు నరసింహారెడ్డి, నాయకులు పాల్గొని పూజలు చేశారు.

ముత్యాలమ్మ ఆలయ పునర్నిర్మాణం

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో గల గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి ఆలయ పునర్నిర్మాణ మహోత్సవాన్ని అర్చకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామదేవతకు గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో వేణుగోపాలస్వామి ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య, షేక్ అలీపాషా, అర్చకులు హరీష్‌కుమార్ చార్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



మఠంపల్లి : సాగర్ సిమెంట్స్‌లో మొక్కలు నాటుతున్న వీపీ రమణమూర్తి, కార్మికులు



నేరేడుచర్ల : మొక్క నాటుతున్న లయన్స్ క్లబ్ సభ్యులు

మఠంపల్లి : పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సాగర్‌సిమెంట్స్ పరిశ్రమ వీపీ రమణమూర్తి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానికంగా కార్మికులు, ఉద్యోగులతో కలిసి ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. ఈ ఏడాది ఐక్యరాజ్య సమితి పర్యావరణ పరిరక్షణ సమితి(యూఎన్ఈపీ) ఇచ్చిన థీమ్ ప్లాస్టిక్ కాలుష్యాన్ని అంతంచేయడం, ప్లాస్టిక్ వాడకం తగ్గించడంపై వివరించారు. అనంతరం పర్యావరణంపై ర్యాలీపై నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ పర్యావరణ విభాగాధిపతి కె.నాగేశ్వరరావు, పరిశ్రమ అధికారులు తూడి వెంకటరెడ్డి, ఉద్యోగులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత పాటించాలి

మునగాల : ప్రతిఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని నారాయణగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రతిఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని పొడిచెత్త, తడిచెత్తను వేర్వేరు చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి సూచించారు. గ్రామప్రజలకు ఆయన పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎస్‌బీఎం జిల్లా కోఆర్డినేటర్ హరి, పంచాయతీ కార్యదర్శి డి.నరేష్, ఏపీఎం శైలజ, పంచాయతీ కార్యదర్శి రజిత, ఫీల్డ్ అసిస్టెంట్ వీరయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని మండల తహసీల్దార్ సురిగి సైదులు అన్నారు. గురువారం మండలంలోని జానలదిన్నె గ్రామంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆయన మొక్కలు నాటి మాట్లాడారు. ప్లాస్టిక్ భూతాన్ని, కాలుష్య నియంత్రణను అరికట్టాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ నర్సయ్య, కార్యదర్శి వర్మ, రాపోలు నవీన్‌కుమార్, నాగార్జున, హోంగార్డు నాగరాజు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులున్నారు.

లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో..

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు జీలకర రామస్వామి, పాఠశాల హెచ్ఎం బట్టు మధు, ప్రభాకర్‌రెడ్డి, యూసుఫ్, పూర్ణచంద్రారెడ్డి, శ్రీను, ఏసు, ప్రదీప్, విద్యార్థులు తదితరులున్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

నడిగూడెం : ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీడీఓ హరిసింగ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ప్రపంచ పర్యావరణ దిదినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించాలని కోరారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎలక ఉషారాణి, టీఏ సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



మునగాల : మొక్క నాటుతున్న ఎంపీడీఓ



నడిగూడెంలో మొక్క నాటుతున్న ఎంపీడీఓ

కొలతల ప్రకారం కూలీలకు వేతనాలు



పనులు పరిశీలిస్తున్న ఇన్‌చార్జ్ ఎంపీడీఓ

మోతె : ఉపాధి కూలీలకు ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారమే వేతనాలు అందుతాయని మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓ టి.ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని మోతె, రావిపహాడ్, లాల్‌తండ గ్రామాల్లో ఆయన పర్యటించి ఉపాధి కూలీలు పని చేసే ప్రదేశానికి వెళ్లి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కూలీలతో మాట్లాడారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారమే కూలీ అందుతుందన్నారు. అనంతరం కూలీల మస్టర్ రోల్స్ తనిఖీ చేశారు. ప్రతి కూలీ పని చేయడానికి కావాల్సిన పరికరాలు వెంట తెచ్చుకోవాలన్నారు. ప్రపంచ పర్యావరణ దిపోత్సవం సందర్భంగా పలు గ్రామాల్లో మొక్కలు నాటారు. ఆయన వెంట ఈసీ శ్రీహరి, పంచాయతీ కార్యదర్శులు, రావిపహాడ్ క్షేత్ర సహాయకురాలు లక్ష్మి, మేట్లు, కూలీలు ఉన్నారు.

చెరువుకట్ట తవ్వుతున్న వారిపై చర్య తీసుకోవాలి



చెరువుకట్టను తవ్వుతున్న జేసీబీని అడ్డుకున్న ఊరచెరువు చైర్మన్ వీరయ్య

నేరేడుచర్ల : పట్టణ సమీపంలో గల ఊరచెరువు కట్టను తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఊరచెరువు చైర్మన్ పేరబోయిన వీరయ్య డిమాండ్ చేశారు. గురువారం జేసీబీతో లారీలు, ట్రాక్టర్ల ద్వారా చెరువు కట్ట మట్టిని తరలిస్తున్న మట్టి మాఫియాను అక్కడికి వెళ్లి ఆయన అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సర్వే నంబర్ 640లో 77.22 ఎకరాల విస్తీర్ణం గల చెరువు ఉంది. చాలా వరకు చెరువు చుట్టూ ఉన్న రైతులు చెరువును ఆక్రమించుకున్నారని, దీంతో ఆ చెరువు ప్రస్తుతం 40ఎకరాలు కూడా లేకుండా పోయిందన్నారు. గతంలో ఇదే విధంగా చెరువు మట్టిని అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకొని అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు. కొంత మంది మట్టి వ్యాపారులు ఇప్పుడు మరోసారి ఏకంగా చెరువు కట్టను తవ్వుతున్నా అధికారులు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆయన వాపోయారు. వర్షాకాలం చెరువు నిండితే కట్ట బలహీన పడి తేగిపోయే ప్రమాదం ఉందని, అధికారులు ఈ విషయంపై స్పందించి అందుకు సంబంధించిన మట్టి వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



హుజూర్‌నగర్‌రూరల్ : లక్కవరం సదస్సులో పాల్గొన్న ఆర్డీఓ శ్రీనివాసులు, అధికారులు



చిలుకూరు : రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ సూర్యనారాయణ

హుజూర్‌నగర్‌రూరల్ : భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండల పరిధిలోని లక్కవరంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సులో 44 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఆర్ఐ శ్రీనివాస్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ సురేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తమ్మారం గ్రామంలో నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రెవెన్యూ సమస్యలపై గ్రామస్తులు 175దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ వాసుదేవరావు, రైతులు పాల్గొన్నారు.

చిలుకూరు : రైతులు భూ భారతి రెవెన్యూ సదస్సులో పాల్గొని తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ అన్నారు. గురువారం మండల పరిధిలోని బేతవోలు జెడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన భూ భారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ ధృవకుమార్, ఆర్ఐలు మంత్రిప్రగడ సీతారామచందర్‌రావు, శ్వేత, కార్యదర్శి సత్యనారాయణ, ఏఎస్ఓ ఆశోక్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మునగాల : భూ భారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ సూర్యనారాయణ తెలిపారు. గురువారం మండలంలోని ఆకుపాములలో నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని నర్సింహాపురం గ్రామంలో ఉన్న శ్రీకోదండరామస్వామి దేవాలయ భూములను పరిరక్షించేందుకు రెవెన్యూ శాఖ చర్యలు చేపట్టాలని దేవాలయ చైర్మన్ గుండు మధుసూదన్‌రావు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. దేవాలయానికి 50ఎకరాల భూమి ఉన్నప్పటికీ కేవలం 11ఎకరాలకే రైతులు కౌలు ఇస్తున్నారని, దీంతో దేవాలయానికి దూపదీప, నైవేద్యాలకు కూడా సరిపోవడం లేదని ఆయన ఆర్డీఓ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ బి.రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నేరేడుచర్ల : భూ భారతితోనే రైతుల సమస్యలు పరిష్కారం అవుతాయని, ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల తహసీల్దార్ సురిగి సైదులు అన్నారు. గురువారం మండలంలోని జానలదిన్నలో నిర్వహించిన భూ భారతి సదస్సులో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మౌనిక, రైతులు పాల్గొన్నారు.

మఠంపల్లి : ప్రభుత్వం చేపట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని హుజూర్‌నగర్ ఆర్డీఓ శ్రీనివాసులు అన్నారు. గురువారం మండలంలోని చెన్నాయిపాలెంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. అనంతరం స్థానికంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సును సందర్శించి రైతులతో మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ మంగారాథోడ్, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నడిగూడెం : భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న భూ భారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ కోరారు. గురువారం మండల పరిధిలోని శ్రీరంగాపురంలో జరుగుతున్న సదస్సును ఆయన పరిశీలించి మాట్లాడారు. 117దరఖాస్తులు సంబంధిత అధికారులు తీసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వి.సరిత, ఆర్ఐ.రాంబాబు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వెదజల్లే పద్ధతి సాగుతో అధిక దిగుబడులు



చిలుకూరు : మాట్లాడుతున్న శాస్త్రవేత్త మానస

చిలుకూరు : రైతులు వరిలో వెదజల్లే పద్ధతి ద్వారా సాగు చేస్తే తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడులు సాధించవచ్చని భారత వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్త డాక్టర్ వి.మానస, కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపలి శాస్త్రవేత్త కిరణ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బేతవోలు గ్రామంలోని రైతువేదిక వద్ద వికసిత కృషి అభియాన్ ద్వారా భూసార పరీక్షలు, నూతన వ్యవసాయ సాగు విధానంపై రైతులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు రాపిడ్ మినీ సాయిల్ టెస్టు కిట్ ద్వారా ఎప్పటికప్పుడు భూసార పరీక్షలు చేసుకోవాలన్నారు. రైతులు మండల వ్యవసాయాధికారుల సూచనలు పాటిస్తూ తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించాలన్నారు. పంట ఉత్పత్తి, నేల ఆరోగ్యాన్ని రైతులు మెరుగుపరచుకోవాలని సూచించారు. రైతులు ప్రధానంగా రసాయన ఎరువుల వాడకంలో ఖర్చు తగ్గించాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి శ్రీధర్, ఏఈఓలు చంద్రశేఖర్, శిరీష, రైతులు పాల్గొన్నారు.

వరిలో చీడపీడలపై అవగాహన కలిగి ఉండాలి

మోతె : వరి పంటను ఆశించే చీడపీడలను నివారించేందుకు రైతులు తగిన జాగ్రత్తలు పాటించాలని వరి పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్ సీహెచ్ పద్మావతి అన్నారు. గురువారం మండల పరిధిలోని సర్వారం గ్రామంలో జరిగిన వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో ఆమె రైతులతో మాట్లాడారు. వరి పంటను ఆశించే చీడపీడల నివారణ జాగ్రత్తలపై వివరించారు. అనంతరం పంటల బీమా యోజనపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్తడి.నరేష్, కేవీకే శాస్త్రవేత్త పి.అక్షిత్, ఏఓలు అరుణ, ఝాన్సీ, రైతులు పాల్గొన్నారు.



మోతె : మాట్లాడుతున్న శాస్త్రవేత్త పద్మావతి

చెరువుగండిని వెంటనే పూడ్చాలి

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని బూరుగడ్డ గ్రామంలో గల నల్లచెరువుకు గురువారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు గండి పెట్టారు. దీంతో చెరువులోని నీరు వృథాగా వెళ్తుంది. చెరువులోని ఒండ్రుమట్టిని తరలించడానికే గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా చెరువుకు గండి పెట్టి నీటిని బయటకు తీస్తున్నారని గ్రామంలోని పలువురు రైతులు ఆరోపించారు. చెరువు ఖాళీ అయితే గ్రామంలో భూగర్భజలాలు తగ్గి బావులు, బోర్లు వట్టిపోయే అవకాశం ఉందని, అధికారులు వెంటనే స్పందించి చెరువు నీరు బయటకు వెళ్లకుండా గండిని పూడ్చాలని, గండి పెట్టిన వ్యక్తులను గుర్తించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఆర్థికసాయం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలో ఇటీవల మృతి చెందిన ఆటో కార్మికుడు గొర్రె వీరబాబు కుటుంబానికి గురువారం హుజూర్‌నగర్ టు మట్టపల్లి రాజీవ్‌గాంధీ ఆటో యూనియన్ కార్మికులు తమవంతుగా రూ.50,016లు, 25 కేజీలు బియ్యం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎస్కే హుస్సేన్, సభ్యులు ఆర్.రాము, ఎం.సైదులు, జె.శ్రీను, బాబురావు, రవి, నాగరాజు, వెంకటరమణ, నరసింహారావు, అనిల్, ప్రేమ్, హుసేన్, హబీబ్, నిజాముద్దీన్, ఖాదర్, రాజేష్ వీరబాబు, వీరబాబు కుటుంబ సభ్యులు, నరసింహారావు, నాగరాజు, జడ రామారావు, తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తుల దోపిడీని సీపీఐ వ్యతిరేకిస్తుంది

హుజూర్‌నగర్ : కార్పొరేట్ శక్తుల దోపిడీని సీపీఐ వ్యతిరేకిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు అన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల సమానత్వానికి మద్దతు పలుకుతూ కార్మికుల పక్షాన సీపీఐ నిలుస్తుందన్నారు. విద్యా, ఉపాధి, ఆరోగ్య రంగాలలో ప్రజలందరికీ సమాన అవకాశాలు ఉండాలని పార్టీ కోరుకుంటుందన్నారు. ఈ నెల 8న జిల్లా కేంద్రంలో నిర్వహించే పార్టీ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సమావేశంలో నాయకులు వెంకయ్య, కృష్ణ, వెంకన్న, స్టాలిన్, నరసయ్య, సైదులు, సురేందర్ ఉన్నారు.

నియామకపత్రం అందజేత

హుజూర్‌నగర్ : పట్టణంలోని బీసీ భవన్‌లో గురువారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని 27వవార్డు మహిళా అధ్యక్షురాలుగా రావినూతల ఇందిరమ్మను నియమిస్తూ ఆ సంఘం నియోజకవర్గం అధ్యక్షుడు డి.శ్రీనివాసరావు నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు జి.దీప, బి.గోవిందరావు, నరసింహచారి, అజయ్‌కుమార్, నాగేశ్వరరావు, యుగంధరాచారి, శ్రీనివాస్, బ్రహ్మచారి, అఖిల్, శ్రీనివాస్‌గౌడ్, శేఖర్ ఉన్నారు.

రేషన్ పంపిణీలో ఇబ్బందులు లేకుండా చూడాలి

గరిడేపల్లి : ఒకేసారి ఇస్తున్న మూడు నెలల రేషన్ పంపిణీలో వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల కేంద్రంలోని చౌకధరల దుకాణాలను గురువారం సందర్శించి మాట్లాడారు. అధికారులు ఇప్పటికైనా తగు చర్యలు తీసుకొని వినియోగదారులకు ఇబ్బందులు లేకుండా రేషన్ పంపిణీ చేయాలని కోరారు. సర్వర్ రాకపోవడంతో రేషన్‌డీలర్లు చాలా ఇబ్బందులు పడుతున్నారని, మూడు నెలల రేషన్‌కు కూడా ఒకే తంబు వేసే పద్ధతిని ఇచ్చి వినియోగదారుల ఇబ్బందులను, రేషన్ డీలర్ల కష్టాలను తీర్చాలని ఆయన కోరారు.

అండర్‌పాస్ బ్రిడ్జిలను నిర్మించాలి

మునగాల : 65వ నంబర్ జాతీయ రహదారి వెంట ఉన్న గ్రామాలలో అండర్‌పాస్ బ్రిడ్జీలను నేషనల్ హైవే అథారిటీ సంస్థ నిర్మించాలని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణయాదవ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయా గ్రామాలలో అండర్‌పాస్ బ్రిడ్జీలు లేకపోవడంతో పలు ప్రమాదాలు సంభవిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

గీత కార్మికుడికి గాయాలు

నేరేడుచర్ల : తాటిచెట్టు పైనుంచి కిందపడి గీత కార్మికుడికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. వివరాల ప్రకారం.. పాత నేరేడుచర్లకు చెందిన బొమ్మగాని వెంకన్న(65) కల్లు తీసేందుకు తెల్ల వారుజామున తాటి చెట్టు ఎక్కాడు. ఆ క్రమంలో తాటిచెట్టు పైనుంచి జారి కిందపడ్డాడు. అతడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతడు బాగానే ఉన్నట్లు కుటుంబీకులు తెపారు